राष्ट्रीय सेवा योजना
National Service Scheme
युवा कार्यक्रम और खेल मंत्रालय
Ministry of Youth Affairs and Sports
भारत सरकार
Government of India

Azadi Ka Amrit Mahotsav
Meri Maati Mera Desh
09th-15th August 2023

स्वच्छ भारत
एक कदम स्वच्छता की ओर

# MUFFAKHAM JAH COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY

## NATIONAL SERVICE SCHEME

## NSS UNIT NO. -7598

## MEDIA COVERAGE OF NSS ACTIVITIES

1. **Name of the Activity : Road Safety Awareness Program**

## రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన



బంజారాహిల్స్ న్యూస్ టుడే: ట్రాఫిక్ నియమాలు పాటించకుండా నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావొద్దని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బేగంపేటలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) ఏసీపీ జి.శంకర్‌రాజు ఇంజినీరింగ్ విద్యార్థులకు సూచించారు. గురువారం బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషన్ సొసైటీ (ఎస్‌యూఈఎస్) అనుబంధ ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాలలో (ఎంజేసీఈటీ) టీటీఐ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌యూఈఎస్ రిజిస్ట్రార్ నరసింహారావు, ఎంజేసీఈటీ ప్రిన్సిపల్ మహిపాల్‌సింగ్ రావత్, డీన్ ఆచార్య ఫర్హతుల్లా హుస్సేనీ, టీటీఐ ఏఎస్సైలు సయ్యద్ వికారుద్దీన్, కృష్ణ, నరేంద్ర, పంజాగుట్ట ఆర్ఎస్ఐ అశోక్ కుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

బంజారాహిల్స్, ఆగస్టు 10: ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్‌రాజ్ అన్నారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3లోని ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్ రాజ్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలపై సరైన అవగాహన లేకపోవడంతో అనేక మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయన్నారు. కళాశాల విద్యార్థులు రాంగ్‌రూట్, సెల్‌ఫోన్ డ్రైవింగ్. అతివేగం కారణంగా ప్రమాదాలకు గురవుతున్నారని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారులు అశోక్ కుమార్, సయ్యద్ వికారుద్దీన్, కృష్ణ, నరేంద్రతో పాటు ముఫకంజా కళాశాల ప్రిన్సిపల్ డా. మహిపాల్ సింగ్ రావత్, డీన్ సయ్యద్ ఫర్హతుల్లా హుస్సేనీ, వికార్ మోహియుద్దీన్ పాల్గొన్నారు.



ముఫకంజా కళాశాలలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజ్

ఆంధ్రప్రభ

# ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- ప్రమాదాలను నివారించి ప్రాణాలు కాపాడాలి
- ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు





సోమాజీ గూడా ఆగస్టు10 (ప్రభన్యూస్) : వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రాణాలు కాపాడాలి అని బేగం పే ట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏసీపీ జి శంకర్ రాజు తెలిపారు. గురువారం పంజాగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ముఫ్ఫాఖామ్ ఝా కాలేజీ లో ట్రాఫిక్ సిబ్బంది ఆర్ఎస్ఐవై అశోక్ కుమార్,ఏఎస్ఐ సయీద్ వికారుద్దీన్, కృష్ణ, నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా స్కూల్, కాలేజీ విద్యార్థులకు,సిబ్బంది కి రాంగ్ రూట్ వెళ్లడం, సెల్ ఫోన్ డ్రైవింగ్,స్టాప్ లైన్, ట్రిబల్ రైడింగ్,పాదాచారులు జీబ్రా క్రాసింగ్ వద్ద వెళ్ళునపుడు వాహనాదారులు వాహనాలు ఆపాలని, ట్రాఫిక్ పోలీసులు ఏ విధంగా రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణలు చేస్తారో వాటిని గురించి కూడా వివరించారు ఏసీపీ జి శంకర్ రాజు. యువత వాహనాలు అతి వేగంతో ట్రాఫిక్ నియమాలు తెలియక నడిపి ఇతరులను ప్రమాదానికి గురి చేసి , ఇరువురికి ఆరోగ్య, ప్రాణ,ఆస్థి నష్టాలు సంభవిస్తున్నాయని అన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని, రహదారులపై క్రమశిక్షణగా వ్యవహారించాలి అని చెప్పారు .ఈ కార్యక్రమంలో 300 మంది విద్యార్థు లు,సిబ్బందితో పాటు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## 2. Name of the Activity : Programe of Climate Change

# పర్యావరణ సమతుల్యత ప్రతీ ఒక్కరి బాధ్యత

**బంజారాహిల్స్ న్యూస్‌టుడే:** పర్యావరణ సమతుల్యతను పరిరక్షించుకొనే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అమెరికాలోని సోలార్ కుకర్స్ ఇంటర్నేషనల్ అండ్ క్లైమేట్ రియాలిటీ అధ్యక్షుడు డా శిశ్‌పాల్‌సింగ్ రావత్ అన్నారు. బంజారాహిల్స్‌లోని ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం 'వాతావరణ మార్పులు' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. శిశ్‌పాల్ సింగ్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రాముఖ్యత, మానవ జీవితంపై దాని ప్రభావం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. సౌర, పవన విద్యుత్‌లను మరింతగా వినియోగంలోకి తేవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. మహీపాల్‌సింగ్ రావత్, అధ్యాపకులు ఎండీ వికార్ మొయినుద్దీన్, ఎన్‌బీవీ లక్ష్మీకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.



**సదస్సులో పాల్గొన్న డా. శిశ్‌పాల్‌సింగ్‌కు జ్ఞాపిక అందిస్తున్న డా. మహీపాల్‌సింగ్, చిత్రంలో అధ్యాపకురాలు లక్ష్మీకుమారి**

**3. Name of the Activity : Program on Waste Management**

# వ్యర్థాల నిర్వహణపై అవగాహన అవసరం



**సమావేశానికి హాజరైన రవికాంత్, కళాశాల ప్రిన్సిపల్ మహిపాల్‌సింగ్ రావత్, అధ్యాపకులు**

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: వ్యర్థాల నిర్వహణపై ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని విశ్రాంత ఐఏఎస్ అధికారి రవికాంత్ అభిప్రాయపడ్డారు. రీయూజ్, రెడ్యూస్, డిస్పోజల్ అంశాలు ఇందులో కీలకపాత్ర పోషిస్తాయని విద్యార్థులకు సూచించారు. బంజారాహిల్స్‌లోని ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాలలో 'వ్యర్థాలను తగ్గించడం, పునర్వినియోగం, విద్యుత్తు ఉత్పత్తి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవికాంత్ మాట్లాడుతూ.. రోజువారీ ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలను పారవేసే పద్ధతులను ప్రజలు తెలుసుకోవాలన్నారు. పునర్వినియోగంతో పాటు త్వరితగతిన డిస్పోజల్ అయ్యే వస్తువుల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎంజేసీఈటీ ప్రిన్సిపల్ డా. మహిపాల్ సింగ్ రావత్, కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ అధికారిణి ఎన్‌బీవీ లక్ష్మీ కుమారి, మెకానికల్ విభాగాధిపతి మహమ్మద్ వికార్ మొహియుద్దీన్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.